## మూడు గంటల కరెంటు చాలన్న

# కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- గిరిజన తండాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే నట్టేట మునిగినట్లే..
- ఆ పార్టీ నాయకులను నియోజకవర్గంలో కాలుపెట్టనివ్వొద్దు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


మేఘ్యా తండాలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్ 4 : గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి బాట పట్టించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం ఆయన కాన్యాయిగూడెం, కొత్తతండా, మేఘ్యాతండా, బలుసుల తండా, అమర్‌సింగ్ తండా, రంగి తండా, బత్తాయితోట తండా, శంకర్ తండా, సర్పంచ్ తండాల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో నృత్యం, బతుకమ్మలతో మంత్రి ఘన స్వాగతం పలికారు. ఆయా తండాల్లో మంత్రి ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఓటు అభ్యర్థించారు. ఆయా తండాల్లో ఎర్రబెల్లి మాట్లాడుతూ.. సుమారు రూ.కోటి వెచ్చించి ఒక్కో గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గిరిజనులు, ఆదివాసీల ఏండ్ల గోసను సీఎం కేసీఆర్ ఎడబాపి, వారి అభివృద్ధికి పాటుపడుతుంటే, ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీని నమ్ముకుంటే నట్టేట మునుగుతామన్నారు. 3 గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్‌ను రైతులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను విభజించి పాలించే కుట్ర లు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీ నేతలను నియోజకవర్గంలో కాలు పెట్టనివ్వొద్దన్నారు. మన కోసం తపన పడుతున్న కేసీఆర్‌కు గెలిపించుకోవాలన్నారు. కాన్వాయిగూడెంలో కాసాని మల్లమ్మ అనే వృద్ధురాలిని మంత్రి ఆప్యాయంగా పలుకరించి అక్కున చేర్చుకున్నారు. 'అవ్వా బాగున్నావా.. పింఛన్ వస్తాం దా.. ఓటు ఎవరికేస్తావు' అని పలకరించగా, నీకే వేస్తాను కొడుకా' అంటూ మల్లమ్మ బదులివ్వడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

### బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రాయపర్తి యాదవ సంఘం నాయకులు మద్దతు పలికారు. అలాగే తొర్రూరు మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు వీరమనేని రాజు, ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వేముల రఘు బీఆర్‌ఎస్‌లో చేరగా, మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, నామినేషన్ ఖర్చుల నిమిత్తం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయి లు – మాధవి దంపతులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జిలు సోమేశ్వర్‌రావు, గోపాల్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, జిల్లా, మండల రైతుబంధు సభ్యులు కిశోర్‌రెడ్డి, సోమనర్సింహారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజ య్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సోమారెడ్డి, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్‌నాయక్, విజయ, సబిత, మాజీ జడ్పీటీసీ కమలాకర్‌నాయ క్, నాయకులు యాదగిరిరావు, సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, మనోహర్, సుధాకర్, సత్యానారాయణ, ఆంజనేయులు, అం జయ్య, చంద్రయ్య, రాజుయాదవ్, కుమార్‌యాదవ్, యూత్ నాయకులు హరీశ్, అనుదీప్, యాకన్న పాల్గొన్నారు.


నామినేషన్ కోసం మంత్రి దయాకర్‌రావుకు రూ.10 వేలు విరాళం ఇస్తున్న మడిపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ దంపతులు

## రెండో విడత నర్సంపేట నుంచి..

- 13 నుంచి ఉమ్మడి జిల్లాలో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన
- తొమ్మిది చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు

వరంగల్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఎన్నికల ప్రచార ప్రక్రియలో భాగంగా బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లాలో రెండో విడుత సభల షెడ్యూల్ ఖరారైంది. పది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి తొమ్మిదిచోట్ల ప్రజా ఆశీర్వాద సభలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను తెలియజెప్పనున్నారు. ఈ నెల 13న నర్సంపేట, 14న పాలకుర్తి, 17న పరకాల, 18న చేర్యాల (జనగామ), 20న స్టేషన్‌ఘన్‌పుర్, 21న డోర్నకల్, 24న ములుగు, భూపాలపల్లి, 28న వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. మొదటి దశ ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ, మహబూబాబాద్, వర్ధన్నపేట నియోజకవర్గాలో ప్రచారం పూర్తి చేశారు.


మాదాసు వెంకటేశ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

## మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాదాసు వెంకటేశ్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 4: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేశ్ ఆ పార్టీని వీడి శనివారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. 2019 నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీజేపీలో ఉన్న ఆయన ప్రజల మధ్య ఉంటూ, వారి కష్ట, సుఖాల్లో పాలుపంచుకున్నారు. ఈ క్రమంలో అతడిని కాదని గుండె విజయరామారావుకు స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ టికెట్ ఇవ్వడంతో ఈ నెల 2న బీజేపీ సభ్యత్వానికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మాదాసు వెంకటేశ్‌కు మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ జాతీయ పార్టీలతో గ్రామాలు అభివృద్ధి చెందవని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందుకే బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ మార్కెట్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అన్నం బ్రహ్మారెడ్డి ఉన్నారు.

# ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ..

- జనగామలో బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం
- ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా సతీమణి నీలిమ
- 26, 27, 22 వార్డుల్లో ప్రచారం
- కుంభకోణాల కాంగ్రెస్, మతోన్మాద బీజేపీకి గుణపాఠం చెప్పాలని పిలుపు
- కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి


26వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నీలిమ, బీఆర్‌ఎస్ నాయకులు


కారు గుర్తుకు ఓటేయాలని వృద్ధుడిని కోరుతూ..

జనగామ, నవంబర్ 04 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం కోసం జనగామ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచిన బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ రెండు రోజులుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం చేర్యాలలో, శనివారం జనగామ మున్సిపాల్టీ వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. తీవ్ర గొంతు ఇన్‌ఫెక్షన్‌తో పల్లా రాజేశ్వర్‌రెడ్డి హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ మేరకు ఆయన సతీమణి నీలిమ, కుమారుడు అనురాగ్‌రెడ్డి ప్రచారంలో పాల్గొంటున్నారు. జనగామ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేసి సత్తా చాటేందుకు ఎన్నికల సమరాంగణంలో కుటుంబ సభ్యులు భాగస్వాములవుతున్నారు. ఇప్పటికే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పల్లెలు, పట్టణ వార్డులో ఒక విడుత ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించగా, ఆయనకు మద్దతుగా సతీమణి, తనయుడు రంగంలోకి దిగారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ శనివారం జనగామ పట్టణంలో నీలిమ ఇంటింటా విస్తృతంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. బోనాలతో నీటిమకు మహిళలు ఘన స్వాగతం పలుకగా, డప్పుచప్పుళ్లు, మేళతాళాలతో ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మున్సిపల్ పరిధిలోని 26, 27, 22వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కోఆప్షన్ సభ్యురాలు ఉల్లెంగుల నవ్య, ఆయా వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, పోకల లింగయ్య, వెన్నం సత్యనిరంజన్‌రెడ్డి, రాజు, జైన రమేశ్, బిజ్జాల నవీన్, గుర్రం నాగరాజు, మహిళ నాయకులు వెన్నం శ్రీలత, చెంచారపు పల్లవి, కొలగాని కావ్య, చొల్లేటి వనజ, మున్సిపల్ కౌన్సిలర్లు బండ పద్మ, సుధా, స్వరూప, పాక రమతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా 'గుర్తులు గుర్తుంచుకో రామక్క.. కారును గుర్తుంచుకో' రామక్క.. అని కళాకారులు పాటలు పాడారు. మహిళలకు బొట్టుపెడుతూ, వృద్ధులను ఆత్మీయంగా పలుకరిస్తూ, యువతకు దిశానిర్దేశం చేస్తూ జనంతో మమేకమవుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు చేపట్టబోయే పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేస్తే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే జనగామ పట్టణ రూపురేఖలు మారుతాయని చెప్పారు. జనగామ నుంచి రాజేశ్వర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. సందర్భంగా బోనాలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. కూరగాయలు అమ్మే మహిళలు, బీడి కార్మికులకు దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు ప్రత్యేకంగా గ్రామ, పట్టణ ప్రణాళిక ద్వారా చేపట్టబోయే పనులు వివరించారు. ఈసందర్భంగా నీలిమ మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మొదటి నుంచి కష్టపడే వ్యక్తి అని ప్రతి గ్రామం, పట్టణానికి ఏ అవసరాలు ఉన్నాయో తెలుసుకుని వాటి ప్రకారం ప్రత్యేకంగా గ్రామ, పట్టణంతో పాటు మొత్తం నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళుతారని చెప్పారు. అభివృద్ధి విషయమై ప్రజలందరితో చర్చించి మీ సహకారంతో తయారు చేస్తారని, హామీలను తప్పకుండా నెరవేర్చి మీఅందరి మెప్పు పొందుతారని ఆశిస్తున్నానని, మీరంతా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తారని ఆశిస్తున్న అని అన్నారు.

